# WANTED విలేకరులు కావలెను

www.manachourasta.com

మన చౌరాస్తా

The Complete News way




'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9676400812


# కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

**పాలకుర్తి, మన చౌరాస్తా :** మండలంలోని వివిధ గ్రామల నుంచి బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీటీసీలు, తాజా మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, 1000 మంది ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సి రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి రోజు రోజుకు వలసలు పెరుగుతున్నాయని అన్నారు. కారు పార్టీ చేసిన మోసాలకు నియోజకవర్గ ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని గుర్తుచేశారు. కొత్తగా చేరిన వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని, కొత్త పాత తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పని చెయ్యాలని సూచించారు, పార్లమెంట్ ఎన్నికల్లో కావ్య కు అధిక మెజారిటీ అందించాలని కోరారు. కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, సీనియర్ నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు, కుమార్, శ్రీనివాస్, కృష్ణ మూర్తి, హరీష్, యూత్, మహిళ నాయకులు పాల్గొన్నారు.

### ప్రచారంలో...

కొడకండ్ల మండలం రేగుల, రేగుల తండా గ్రామంలో ఉపాధిహామీ కూలీలా వద్దకు వెళ్లి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఓటు అభ్యర్థించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కడియం కావ్య చేతి గుర్తుకు అత్యధిక ఓటు వేసి గెలిపించాలని, కోరారు.

